# 2018లో

## ఉగాది, పంద్రాగస్టు, దీపావళి పండుగలకు మాత్రమే ప్రత్యేక సంచికగా వెలువడుతుంది!

నవంబరు, 2017 సంచిక తర్వాత చందాదారుల వ్యవస్థ రద్దవుతోంది!
సరికొత్త ప్రణాళిక ప్రకారం :

✪ 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307-350) (400 పేజీలు) 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ఐదవ భాగంగా శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాదికి ముందే ఖచ్చితంగా వెలువడుతుంది!

✪ బకాయిలు లేని చందాదారులందరూ ఈ ప్రచురణలో పాక్షికంగా పరోక్ష భాగస్వాములు కాబోతున్న కారణంగా వారందరికీ ఉచితంగా పంపబడుతుంది.

✪ మిగతా వారికి కనీస మద్దతు ధర : రు. 1,400/-, రవాణా ఖర్చులు కలిపి! వారందరూ తప్పనిసరిగా ముందుగా సొమ్ము పంపించాలి.

✪ ✪ ✪

✪ 'రచన పంద్రాగస్టు ప్రత్యేక సంచిక' (240 పేజీలు) సకాలంలో వెలువడుతుంది. కనీస మద్దతు ధర : రు. 440/-కు మించదు, రవాణా ఖర్చులు కలిపి!

✪ 'రచన దీపావళి ప్రత్యేక సంచిక' (400 పేజీలు) సరైన సమయానికి వెలువడుతుంది. కనీస మద్దతు ధర : రు. 800/-కు మించదు, రవాణా ఖర్చులు కలిపి!

✪ ఈ రెండు ప్రత్యేక సంచికలనూ పొందడానికి 96వ పేజీలోని 'అంగీకారపత్రం' పంపడం తప్పనిసరి!

✪ ఈ ప్రత్యేక సంచికల కనీస మద్దతు ధరలను కేవలం వాటి తయారీకయ్యే ఈనాటి ఖర్చులను బట్టి అంచనా వేసి సూచించడమైంది.

✪ ✪ ✪

సరికొత్తగా పునర్నిర్వచించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికి సంపుటి (మొదటి నాలుగు భాగాలు) తయారీలో 71% పని పూర్తయింది.
ఖచ్చితమైన విడుదల తేదీని వచ్చే సంచికలో ప్రకటించగలమనుకుంటున్నాము.
ఏవిధమైన రాజీ పడకుండా వీలైనంత త్వరగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని తయారించి రచనాభిమానులకు అందజేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతోందని మనవి!
పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మా వంతు!
ఒక పత్రిక రజతోత్సవ సంపుటి ఇలా కూడా ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!



సంపుటి : 17
సంచిక : 6
సెప్టెంబరు : 2017

304

పేజీలు : 100
వెల : ` 30/-

# రచన
ఇంటింటిపత్రిక

ముఖచిత్రం :: అలనాటి అపురూప గాయని రావు బాలసరస్వతీదేవి :: చిత్రకారుడు : బాపు (2000)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ-మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్

సంపాదకీయం 5 కథ-కమామీషు

ప్రత్యేక రచన
రాగాల వాగ్దేవి రావు బాలసరస్వతీదేవి 80
- ఇంద్రగంటి జానకీబాల

'బాపు స్మరణీయం'

పేజీలు : 97 – 98
ముఖచిత్రం వెనుక కథ : శంకు : 97

## సీరియల్ రచనలు

గగనానికి ఇలకూ బహుదూరం
- వసుంధర 13
డింకనేష్
- కవన శర్మ 50

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 9
పజిలింగ్ పజిల్ - 304
- నిర్వహణ : సుధామ 10
సాహితీ వైద్యం - వసుంధర 43
ఫేమిలీ ఆల్బమ్
- మల్లాది వెంకట కృష్ణమూర్తి 80
ఉత్తరరచన 96

## కథలు

కథాపీఠం కథ ... అపగామిత
- కృష్ణవేణి 28
సరికొత్త రచయిత కథావాహిని : మంగమ్మత్త కథలు
మొహమాటానికి సన్మానం
- దీపక్ కుమార్ రెబ్బాప్రగడ 34
సర్వెంట్‌మెయిడ్ డాట్ కామ్ – 3
- పాలెపు బుచ్చిరాజు 40
ఈ నెల ప్రత్యేక బహుమతి పొందిన కథ ...
మాయాజాలం - తిరుమలశ్రీ 64
సుధాప్రద గుడి - ఎలక్ట్రాన్ 69
కథాపీఠం కథ ... టోల్‌ఫ్రీ నెంబర్
- నాగేంద్ర కాశి 74

## కార్టూన్లు

జయదేవ్ : 2

వచ్చే సంచికలో కథకులు

**కలశపూడి శ్రీనివాసరావు : పి.వి. శేషారత్నం : సన్నిహిత్ : పి.ఎస్. నారాయణ తదితరులు**

ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్‌డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెససరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్‌పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!

**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

***సంపాదకుడు***
**వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

# సంపాదకీయం

'డిస్రప్ట్ యువర్‌సెల్ఫ్' అన్నది ఆధునిక మేనేజ్‌మెంట్ లోని ఒక ముఖ్య ప్రక్రియ.

*మనల్ని మరెవరో అధిగమించకుండా ఉండాలంటే*
*మనల్ని మనమే అధిగమించాలి.*
*మనల్ని ఎవరూ ఓడించకుండా ఉండాలంటే మనల్ని*
*మనమే ఓడించుకోవాలి.*
*మన వ్యవస్థను ఎవరూ విధ్వంసం చేయకుండా*
*ఉండాలంటే ఆ పని మనమే చేయాలి.*
*ఆ పాత శిధిలాల మీద స్వయంగా మనమే కొత్త*
*సౌధాన్ని నిర్మించాలి.*

ఇందుకు అందరికీ అనుభవంలోకి వచ్చిన మైక్రోసాఫ్ట్ వారి విండోస్ అప్‌గ్రెడేషన్ అతిమంచి ఉదాహరణ!

✪ ✪ ✪

ఆగస్టు 7న మొదటి గంటలోనే *'జన్మదిన శుభాకాంక్షలు'* అన్న మెసేజ్ వచ్చింది. అలాంటప్పుడు వయసు ఒక ఏడాది పెరిగిందని కాక, తరిగిందన్న భావన కలుగుతూంటుంది ఎప్పుడూనూ! మిగిలిన వయసు x-y కదా అనిపిస్తుం టుంది. ఆ x విలువ ఎంతో... ఎవరూ చెప్పలేరు!!!

చిన్నప్పుడు స్కూల్లో జనరల్, కాంపోజిట్ లెక్కల్లో ఏదో ఒకటి తీసుకోవాలి ఫిఫ్త్ ఫారంలో. *'ఆల్‌జీబ్రా గుండె గాభరా'* అనుకునేవాళ్లు పిల్లలూ, పెద్దలూ. మాకు జనరల్ లెక్కల మేస్టారు శనగపల్లి సుబ్బారావుగారు. క్లాసు కొచ్చి చాక్‌పీస్ బోర్డ్ మీద పెట్టేవాడు కాదు. 'అంతలో ఇంత తీసేసి వచ్చిం దానిని ఇంతపెట్టి భాగించండి... ఆన్సరు వచ్చేస్తుం'దని చిట్కా వైద్యంలా జనరల్ లెక్కలు చెప్పేవాడు.

ఇక కాంపోజిట్ లెక్కల మాస్టారు నారాయణ సింగ్ గారు ఆయనకు పూర్తిగా వ్యతిరిక్తం. క్లాస్‌కి రాగానే బ్లాక్‌బోర్డ్ మధ్యలో పైనుంచి క్రిందకు నిలువుగా ఓ గీత గీసేవాడు. ఎడంవైపు పైనుంచి మొదలెట్టి నోటితో లెక్క చెబుతూనే ప్రతి ఒక్క స్టెప్‌నీ విధిగా రాసుకుంటూ పోయేవాడు. అదయిపోగానే కుడివైపు మరో లెక్క. రాస్తూ, చెబుతూండే ఆ పద్ధతి చక్రకేళీని ఒలిచి నోటికం దిస్తున్నట్లుగా ఉండేది. అందుకే ఆయన్ని అందరం *'సింగు మేస్టారు'* అని ఆప్యాయంగా పిలుచుకునేవాళ్లం. ఆయన వేసిన పునాది కారణంగానే పై చదువుల్లో మాథ్స్‌లో ఎప్పుడూ తప్పలేదు.

చాలా రోజులకిగానీ బ్లాక్‌బోర్డ్ మీద ఆయన నిలువు గీత ఎందుకు గీసేవాడో, దాన్లోని అంతరార్థమేమిటో బోధపడింది కాదు.

ఆయన లెక్క బ్లాక్‌బోర్డ్ మీద రాస్తుంటే పిల్లలందరూ నోట్ పుస్తకాల్లో రాసుకోవాలి. మర్నాడు క్లాసులో ఆ లెక్కలే చేయమని ఇస్తే తప్పు లేకుండా చేయాలి. తప్పొస్తే డస్టర్ మీద పడిందన్నమాటే! ఒక స్టెప్ మిస్ చేసినా ఊరుకునేవాడు కాదు. జవాబు కరెక్టయినా స్టెప్పులన్నీ రాయకపోతే మార్కులు పూర్తిగా పడవనీ విడమర్చి చెప్పే వాడు. పెద్దదిగిన తర్వాత అందుబాటులో ఉన్నదాన్ని సంపూర్ణంగా వాడుకోవాలనీ, ఫలితం పొందడానికి దగ్గిర మార్గాలుండవనీ... ఒకదాని తర్వాత ఒకటిగా అడుగులు వేయాలనీ తెలిసొచ్చి ఆచరణలో పెట్టడం జరిగింది. అందుకే ఆయన ఈనాటికీ మనసు పొరల్లో

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## రద్దవుతున్న 'రచన' చందాదారుల వ్యవస్థ!!!

2018 నుంచీ ఉగాది, పంద్రాగస్టు, దీపావళి పండుగలకు ప్రత్యేక సంచికలను వెలువరించాలన్న నిర్ణయం తీసుకున్న దరిమిలా ఇప్పుడున్న 'రచన' చందాదారుల వ్యవస్థ రద్దవుతున్నది. ఆ కారణంగా :

1. 2018 నుంచి ప్రచురింపబడే ప్రత్యేక సంచికలకు ముందుగా సొమ్ము పంపాల్సిన అవసరం లేదు. ఆ పుస్తకాలు మీకు అందిన మీదటనే సొమ్ము పంపవలసి ఉంటుంది. అయితే, సౌలభ్యం కోసం అలా పంప గలమని ముందుగా, 96వ పేజీలో ఇచ్చిన, అంగీకారపత్రం మాత్రం వెంటనే పంపించాలి.

2. గత మూడేళ్లలో శాశ్వత చందాదారులుగా నమోదు అయిన వారికి మాత్రం 2018 'రచన ప్రత్యేక సంచికలు' అన్నీ పంపబడతాయి. ఆ మీదట, 2019 నుంచి, వారు కూడా అందరి లాగానే సొమ్ము పంపాల్సిఉంటుందని గమనించగలరు.

3. ఇటీవల కొన్ని నెలలుగా చందాదారులకు చేస్తున్న మా విన్నపాలను మన్నించి చందాకాలపరిమితిని పొడిగించుకున్న వారికి ధన్యవాదాలు! అలా బకాయిలు లేని చందాదారుల కాలపరిమితి 350 సంచిక వరకూ ఉన్నవారందరికీ 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307-350) పంపబడుతుంది. చందాదారులు కాకుండా షాపుల్లో పత్రికను కొని చదివేవారూ, బకాయిలున్నవారూ 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307-350) కావాలనుకుంటే రు. 1,400/- పంపాల్సి ఉంటుంది.

బకాయిలు లేని విదేశీ చందాదారులు తమ ఇండియా చిరునామా, ఫోన్ నెంబరుతో సహా, తెలియజేస్తే 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' మాత్రం పంగలము.

4. సౌలభ్యం కోసం ప్రస్తుత సబ్‌కోడ్ నెంబర్లే అమలులో ఉండగలవు. ఉత్తరాలు రాసేటప్పుడు సబ్‌కోడ్ నెంబరు ఉదహరించడం తప్పనిసరి!

5. ఇలాంటి సరికొత్త ప్రణాళికను నిర్భీతిగా ప్రవేశపెట్టడానికి కారణాలు నాలుగు :

*ఒకటి : చందాదారులకు 'రచన' నుంచి ఎన్నడూ ఒక్క రూపాయి కూడా బకాయి ఉండకూడదన్నది!*

*రెండు : 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' విడుదల నాటికి 'రచన' బ్యాంక్ ఎకౌంట్‌లో మినిమమ్ బాలెన్స్ మాత్రమే ఉండాలన్నది!*

*మూడు : ఇప్పుడున్న జవసత్వాలు రేపటి దాకానో లేక మరో ఐదు పదేళ్ల దాకానో మరింతగా క్షీణించకుండా కాపాడుకోవాలనే స్వార్థం!*

*నాలుగు : 'రచన' చందాదారుల మీద మాకున్న అచంచల విశ్వాసం!!!*

'రచన' - రచనాభిమానుల మధ్య పాతికేళ్లకు పైగా కొనసాగిన పరస్పర అనుబంధం, నమ్మకం ఇకముందు కూడా కొనసాగగలదనే మా విశ్వాసం!

- శాయి : సంపాదకుడు

నిలిచి ఉన్నాడు. ఆయన చెప్పిన లెక్కల్లో తెలియని విలువలను కనుక్కునేందుకు x, y, n ఉపయోగపడేవి.

ఇప్పటి వయసు y అనుకుంటే ఇంకా మిగిలి ఉన్న వయసు సరిగా లెక్క కట్టాలంటే x, y, n ఫార్ములా పనికొస్తుందా? బిలియన్ రూకల ప్రశ్న ఇది.

దీనికి సమాధానం ఏ సైన్సూ, ఏ కంప్యూటరూ చెప్ప లేదు... చెప్పలేవు. అందుకే మనకు మిగిలి ఉన్న వయసు మరో సెకనో లేక ఐదు పదేళ్లనో, పాతికేళ్లనో చెప్పుకోవాలంతే! అందుకు తగినట్లు మన జీవితాన్ని మన కనువైన రీతిలో మలుచుకుని ముందుకు సాగాలి.

మొన్నోరోజు ఓ రచనాభిమాని కలిసినప్పుడు 'ఎప్పు డూలేంది మీరీ మధ్య చందాకాలపరిమితి పొడిగింపు విషయంలో మరీ నిష్కర్షగా ఉంటున్నారెందుకు?' అనడి గేరు. 'అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు కదా!' అన్నది జవాబు.

యదార్థమైన మాటలు ఎప్పుడూ బహు చేదుగానే ఉంటాయి. అబద్ధాలతో కూడిన మెరమెచ్చు మాటలు ఎప్పుడూ తియతీయగానే ఉంటాయి. వాటినే అందరూ మెచ్చుతారు... కోరతారు... నమ్ముతారు. కానీ నిజమైన మిత్రులు చేదు గుళికలనే ఇష్టపడతారు.

గత రెండేళ్లుగా వారంలో కనీసం మూడు నాలుగు రోజులు పోస్టాఫీసుకి వెళ్లి కాపీలు మిస్ అయ్యాయని చెప్పిన చందాదారులకి మరో కాపీ మామూలు పోస్టులో పంపడమన్నది ఒక నిరంతర ప్రక్రియ అయి కూచున్నది. ఇది ఇండియా పోస్టువారి సౌజన్యం! దీనికి తోడు రోజూ ఉదయపు కార్యక్రమం ఎలా ఉంటుందంటే...

రాత్రి ఏ సమయంలో నిద్ర కుపక్రమించినా ఐదు న్నరకు లేవడం ఇరవై ఏళ్లకు పైగా ఉన్న అలవాటు. గత నాలుగేళ్లుగా ఆ సమయంలోనూ, ఆ తర్వాత పేపర్ చదువుతూ ఏడున్నరకూ గళాసుడు ఫిల్టర్ కాఫీ కాచుకుని త్రాగడం ఓ వ్యసనం. ఆ ఖాళీ సమయంలో ప్రూఫులు చూడడం, 'రచన' నెలవారీ కవర్ల మీద స్టాంపులు అతికించడం, బ్యాంకులో చెక్కులు వేయడానికి ముందుగానే పే-ఇన్ ఫారాలు, చెక్కుల వివరాలు మినహా. నింపడం లాంటి బండ పనులు చేయడం... కొండొకచో పని మనిషి నాగాలు పెట్టిన ప్పుడు ఆ పనులన్నీ చేసుకోవడం, ఆ తర్వాత టిఫిన్ చేసుకుని తిని, తయారయి 'రచన' పనుల్లో నిమగ్న మవడం... ఆ తర్వాత ఎప్పుడో సాయంత్రం పూట వంట చేసుకుని భోజనం అయిందనిపించి మరలా 'రచన' పనుల్లో తలమునకలవడం...

గత అక్టోబరు-నవంబరులో వైరల్ ఫీవర్ బారిన పడేదాకా రోజుకి 16-18 గంటలు 'రచన' పనులు చేసుకుంటూండడం జరిగేది. ఏనాడూ నిస్సత్తువ అనిపించేది కాదు. మరికొంతసేపు పని చేయాలనీ ఉండేది.

పదిహేనేళ్ల తర్వాత పడకేసిన ప్రభావం కారణంగా కాబోలు అప్పటి నుంచీ పని గంటలు సగానికి సగం తగ్గిపోయేయి. ఇప్పటికి పది నెలలు గడిచినా ఒకప్పటి శక్తి తిరిగి రాలేదు. శరీరంలో ఎనర్జీ లెవల్స్ పడిపోయాయనిపిస్తోంది. రోజువారీ పనులు చేసుకుంటూ ఉండాలంటే... రేపటి దాకానో, మరో పది పదిహేనేళ్ల దాకానో ఇప్పటి ఎనర్జీ లెవెల్స్ తగ్గకుండా చూసుకోవాలి కదా... అందుకు చిన్న చిన్న రుగ్మతలు సోకి, ముదరకుండా శరీరానికి తగినంత రోజువారీ విశ్రాంతి ఇవ్వాలి కదా! ఈమధ్య వ్యక్తిగతంగా కలిసినవారూ, ఫోన్‌లో మాట్లాడుతున్నవారూ నా ఆరోగ్యం గురించి ప్రస్తావించడం వారికి నా పట్ల ఉన్న కన్సర్న్‌ను తెలియజేస్తుంది. అదే సమయంలో ఆరోగ్య సంరక్షణపట్ల జాగరూకత వహించాలన్న హెచ్చరికనూ గుర్తుచేస్తోంది.

విశాఖలో 'రచన' ప్రారంభించినప్పుడు అందరూ ఆ ఊర్నించి వెలువడ్డ ఏ పత్రికా ఏడాది కాలం నిలబడలేదని నిరుత్సాహపరిచేరు. పాతికేళ్లు నడపగలననే నమ్మకంతో, జగమొండితనంతో అనేకానేక ఆటుపోట్లను ఎదుర్కొని లక్ష్యం చేరుకోవడమేగాక, కొసరుగా మరో ఏడాది పూర్తి చేయగలుగుతున్నాను. ఆ రకంగా ఒక విధంగా తృప్తిగా ఉందో లేదో గానీ అసంతృప్తిగా లేదని మాత్రం ఘంటాపథంగా చెప్పగలను.

'రచన' ప్రారంభించినప్పటి నుంచీ ఇప్పటిదాకా ఏనాడూ జమాఖర్చుల జోలికి పోలేదు. ఎందుకంటే ఎప్పుడూ 'రచన'కి మదుపు పెడుతూండడమే కారణం! మన పిల్లల్లో తక్కువ శక్తి ఉన్నవాళ్లని మరింత జాగ్రత్తగా చూసుకుంటాంగదా... అలాగేనన్నమాట!

'రచన' నా ఐదో సంతానం అని బాగా కావాల్సిన మిత్రులంటుంటారు. అవును కదా మరి!

ఇండియా పోస్టు వారి బారి నుండి తప్పించుకోవడానికి కొరియర్ వ్యవస్థను ఆశ్రయించాలనుకొన్న తర్వాత మొదటిసారిగా రవాణా ఖర్చుల మీద దృష్టి సారించడం జరిగింది. 250 గ్రాముల వరకూ రు.30 నుండి రు.50 వరకూ అవుతుంది, రాష్ట్రాన్ని బట్టి. అంటే ఒక సంచిక పంపడానికి పత్రిక ఖరీదును మించిపోతోంది రవాణా ఖర్చు. అంచేత రెండు, మూడు నెలలకోసారి తీసుకొద్దామంటే బరువు 250 గ్రాములు దాటుతుంది. అప్పుడు 251 గ్రాముల నుంచి కేజీ వరకూ రు.40 నుంచి రు.100 దాకా అవుతుంది. కాబట్టి రెండు మూడు నెలలకోసారి పత్రికను తెస్తే మాతోబాటు చందాదారులు కూడా అమిత భారాన్ని మోయాల్సి వస్తుంది.

అన్ని సమీకరణాలనూ బేరీజు వేసుకుని, రకరకాలుగా కొన్ని నెలలపాటు గుంపిజంపీలు పడిన తర్వాత, చివరాఖరికి పంద్రాగస్టునాడు, 2018 నుంచీ 'రచన'ను నాలుగు నెలలకోసారి ప్రత్యేక సంచికగా తేవడం సముచితంగా ఉంటుందనే నిర్ణయానికి రావడం జరిగింది.

పూర్వం ఓ సంచిక సంపాదకీయంలో బెంగాల్‌లో ప్రతి ఏటా దుర్గాపూజకి ఓ భారీ సంచిక మాత్రమే వెలువరించే పత్రికల గురించి ప్రస్తావించడం జరిగింది.

అదీకాక తెలుగులో 'ఆంధ్రపత్రిక ఉగాది ప్రత్యేక సంచిక', 'యువ, జ్యోతి మాసపత్రికల దీపావళి సంచిక'లను మనం మరువగలమా?!

అందుకే 2018 నుంచీ ఉగాది, పంద్రాగస్టు, దీపావళి పండుగలకు ప్రత్యేక సంచికలను వెలువరించా

లనే నిర్ణయానికి రావడం జరిగింది.

*'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'* తయారీ పనులకు ఇబ్బంది కలుగకుండా రాబోయే మార్చి సంచిక వరకూ 60–70 శాతం పనులు ఇప్పటికే పూర్తి చేయడం జరిగింది. తాజా నిర్ణయం ప్రకారం నవంబరు సంచికతో 'రచన'కి 26 ఏళ్లు పూర్తవుతాయి కాబట్టి అప్పటితో మాసపత్రికకి చుక్క పెట్టి, ప్రత్యేక సంచికల మీద దృష్టి పెట్టడం జరుగుతుంది. ఇప్పటికే పాక్షికంగా తయారైన డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి, మార్చి సంచికలను కలగలిపితే సగం ఉగాది సంచిక తయారైంది.

*'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'*లో సింహ భాగాన్ని వీక్షణానికే పరిమితం చేసి *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'*లో మిగతా రజతోత్సవ విశేషాలనూ, రచనలనూ చేర్చాలన్నది సంకల్పం!

ఆ విధంగా ఉగాదికి విడుదల కాబోతున్న *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* (307–350) ఒకరకంగా *'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'*కి ఐదవ/చివరి భాగంగా భాసిల్లగలదని అనుకుంటున్నాము.

'రచన' వస్తోందొస్తోందన్న తొలి ప్రకటన నాటినుంచీ *'రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!'* అని రాస్తూ వస్తోన్న దానిలోని అంతరార్థం నుంచీ అనేకానేక విశేషాలతో పాటుగా అనేక కొత్త కథలూ, పాతికేళ్లుగా రచనానుబంధం కలిగిన ముగ్గురు ప్రముఖ రచయితల ప్రత్యేక రచనలూ, తెలుగు మాసపత్రికల సమగ్ర చరిత్ర తాలూకు సూచనామాత్ర విశేషాలూ ఈ ఐదవ భాగంలో చోటుచేసుకుంటున్నాయి.

ఒక ప్రముఖ రచయిత పూర్తి నవల ప్రత్యేక ఆకర్షణ!

బకాయిలు లేని చందాదారులందరికీ, వారి మిగులు సొమ్ము ఎంత ఉన్నదన్నదాంతో సంబంధం లేకుండా ఈ *'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307–350)* అందగలదు. అంటే మరోరకంగా బకాయిలు లేని చందాదారులందరూ *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* ప్రచురణలో పాక్షికంగా పరోక్ష భాగస్వాములౌతున్నట్లే లెఖ్ఖ!

చందాదారుల వ్యవస్థను రద్దు చేయాలనుకోవడానికి మరో ముఖ్య కారణం భవిష్యత్తులో ఏ ఒక్క చందాదారుకీ 'రచన' తరఫున బకాయి ఉండకూడదన్న నిబద్ధత! ఆ విధంగా నాలుగేళ్ల క్రితం రాసిన నా వీలునామాలో బకాయిల గురించి ప్రస్థావించిన అంశానికి సార్థకత చేకూరుతుందన్నది మరో కోణం!

నేను కూడా చాలా పత్రికలకు చందాదారుణ్ణి... గతంలోనూ, ఇప్పుడూనూ! కొన్ని పత్రికలు ఏ సూచనా లేకుండా అర్థాంతరంగా మూతబడినప్పుడు 'ఫలాని పత్రిక వాళ్లు మిగులు చందా సొమ్ము మింగేశారు' అన్న ఆలోచనకు అతీతుడ్ని కాలేకపోయేను.

అలాంటి ఆలోచన రచనాభిమానుల్లో ఏనాడూ కలగకూడదన్నదే నా అభిమతం! అందుకే ముందుగా ఈ నాలుగు మాటల ద్వారా వాస్తవ పరిస్థితులను రచనాభిమానులకు సవివరంగా తెలియజేస్తున్నాను.

సంస్థలు నడిపే పత్రికల విషయంలో పరిస్థితి వేరు... కానీ ఒక వ్యక్తి నడిపే పత్రిక విషయంలో మాత్రం చందాదారుల బకాయిల విషయంలో తగు జాగరూకతతో మెలగక తప్పదుగాక తప్పదు. అందుకే ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోవాల్సిరావడం అనివార్యమైంది.

'ఇందుకు ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయవచ్చు గదా?' అని ఎవరైనా అడగడం సహజం!

నాలుగేళ్ల క్రితం వరకూ మా పెద్దబ్బాయికి, 'నా తర్వాత నీకు 'రచన' తరఫున ఫైనాన్సియల్ లయబిలిటీ ఇంత ఉంటుంది' అంటూ స్థూలంగా జమాఖర్చులు కంప్యూటర్‌లో తరచూ చూపిస్తుండేవాడిని. ఆ లయబిలిటీ ఎప్పుడూ కొద్ది వేలలోనే ఉంటుండేది. అందుకు కొంచెం అటూ ఇటూ సరిపడా సొమ్ము 'రచన' ఎకౌంట్‌లో ఉండనూ ఉండేది. కానీ అతనికి పెళ్లయిన ఏడాది తర్వాత పరిస్థితులు అనూహ్యంగా మారిపోయేయి.

'రేమాండ్స్' సంస్థ అధినేత విజయ్‌పత్ సింఘానియా దురవస్థ గురించి అందరూ వినే ఉంటారు. తన షేర్లన్నీ పెద్ద కొడుకు పేరిట మార్చి, తన బిజినెస్ సామ్రాజ్యాన్ని అప్పజెప్పడమూ, అతను తండ్రిని, సోదరుని గాలికొదిలేసి సర్వం తనదే అనుకుంటూ రెచ్చిపోవడం జరిగిందట. చివరికి ఆ రచ్చ గత కొన్నేళ్లుగా కోర్టులో కాలం గడుపుతోందట.

ఇప్పటి నా పరిస్థితీ దాదాపు అందుకు భిన్నంగా లేదు. ఆ కారణంగానే 'రచన' వ్యవహారాలను నా తదనంతరం – అది రేపు కావచ్చు... మరో ఐదు పదేళ్లకు కావచ్చు– ఎవరికీ అప్పగించే సాహసం చేయకూడదు గాక చేయకూడదనుకున్నాను.

ఈ మాటలు మరీ చేదుగా అనిపిస్తూండవచ్చు కానీ ఉన్నమాట ఉన్నట్లుగా చెప్పుకోవడం నా నైజం! అంతే!!

304

# కిరణ్ ప్రభ చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితాసంపుటి)

రేఖాచిత్రం



## వెన్నెల

పసిపాప బోసి నవ్వులాంటి వెన్నెల
అమ్మ ఒడి వెచ్చదనం లాంటి వెన్నెల
కాటుక కంటి జాలి చూపులాంటి వెన్నెల
మళ్ళీ మళ్ళీ వెనక్కి వెళ్ళాలనిపించే బాల్యం
లాంటి వెన్నెల
అనంతమైన ఆశలు నింపే కమ్మటి రేపు
లాంటి వెన్నెల
దోసిళ్ళతో తాగి అమరత్వం పొందా
లనిపించే వెన్నెల
శిఖరాల మీదుగా మైదానంలో
విరబూసిన వెన్నెల
పచ్చని పచ్చిక తివాచీ మీద చలి చెలితో
ఊసులాడే వెన్నెల
వెన్నెలా... వెన్నెలా..
వుండిపో నా నిండు కన్నులా..!!

*(నవంబర్ 1999)*

## చందాదారులకు 'రచన' నుంచి అందాల్సిన బకాయిలు

చందాదారుల కాలపరిమితిని ఒక పద్ధతిలో క్రమబద్ధీకరించడానికై రు. 450/- పంపమని కొద్ది నెలలుగా ప్రతీ సంచికలోనూ కోరుతూ వస్తున్నాము. చాలామంది సవ్యరీతిలో స్పందించినా, ఇంకా కొద్దిమంది నుండి స్పందన లేదు. ఆ కారణంగా వారందరికీ చిట్టచివరి అవకాశంగా, ఆగస్టు నెలాఖరును తుది గడువుగా నిర్ణయిస్తూ, జూలై నెల చివరి వారంలో పేరు పేరునా ఉత్తరాలు రాయడం జరిగింది. అలా స్పందించని వారికి మా వద్ద ఉన్న మిగులు సొమ్మును పంపుతామని కూడా చెబుతూ వచ్చాము.

అలా స్పందించని వారికి 'రచన' చెల్లించాల్సిన బకాయిలు, స్థూలంగా, ఇలా ఉన్నాయి (17-08-2017) :

01. 307 సంచిక వరకూ చెల్లించిన వారు : 12 :: చెల్లించాల్సిన మొత్తం : 12 X రు. 29-00 = రు. 348-00
02. 308 సంచిక వరకూ చెల్లించిన వారు : 11 :: చెల్లించాల్సిన మొత్తం : 22 X రు. 29-00 = రు. 638-00
03. 309 సంచిక వరకూ చెల్లించిన వారు : 08 :: చెల్లించాల్సిన మొత్తం : 24 X రు. 29-00 = రు. 696-00
04. 310 సంచిక వరకూ చెల్లించిన వారు : 18 :: చెల్లించాల్సిన మొత్తం : 72 X రు. 29-00 = రు. 2,088-00
05. 311 సంచిక వరకూ చెల్లించిన వారు : 10 :: చెల్లించాల్సిన మొత్తం : 50 X రు. 29-00 = రు. 1,450-00
06. 312 సంచిక వరకూ చెల్లించిన వారు : 10 :: చెల్లించాల్సిన మొత్తం : 60 X రు. 29-00 = రు. 1,740-00
07. 313 సంచిక వరకూ చెల్లించిన వారు : 13 :: చెల్లించాల్సిన మొత్తం : 91 X రు. 29-00 = రు. 2,639-00
08. 314 సంచిక వరకూ చెల్లించిన వారు : 10 :: చెల్లించాల్సిన మొత్తం : 80 X రు. 29-00 = రు. 2,320-00
09. 315 సంచిక వరకూ చెల్లించిన వారు : 11 :: చెల్లించాల్సిన మొత్తం : 99 X రు. 29-00 = రు. 2,871-00
10. 316 సంచిక వరకూ చెల్లించిన వారు : 15 :: చెల్లించాల్సిన మొత్తం :150 X రు. 29-00 = రు. 4,350-00
11. 317 సంచిక వరకూ చెల్లించిన వారు : 07 :: చెల్లించాల్సిన మొత్తం : 77 X రు. 29-00 = రు. 2,233-00
12. 318 సంచిక వరకూ చెల్లించిన వారు : 10 :: చెల్లించాల్సిన మొత్తం : 120 X రు. 29-00 = రు. 3,480-00
13. 319 సంచిక వరకూ చెల్లించిన వారు : 21 :: చెల్లించాల్సిన మొత్తం : 273 X రు. 29-00 = రు. 7,917-00

**చెల్లించాల్సిన మొత్తం : రు. 32,770-00**

*ఆగస్టు నెలాఖరు దాకా చందాదారుల నుంచి వచ్చే చెల్లింపులు చూసుకుని మిగిలిన వారికి పంపాల్సిన సొమ్మును చెక్కు రూపంలో వాపసు చేయడం జరుగుతుంది. ఇలా బకాయి చెల్లింపులు అందుకున్నవారు 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307-350) కావాలనుకుంటే రు. 1400/- పంపాల్సి ఉంటుందని గమనించగలరు.*

- సంపాదకుడు

అంతలో వారి దగ్గరకు వచ్చాడు ఓ యువకుడు.

లేట్ ట్వెంటీస్‌లో ఉంటాడు.

జీన్స్, టి-షర్ట్‌లో స్టైలిష్‌గా ఉన్నాడు.

చేతిలో మూడు ఐస్‌క్రీమ్ కప్స్ ఉన్నాయి.

మన్మథ్‌ని చూసి, "హలో!" అంటూ పలుకరించాడు.

"మన్మథ్! మీట్ మై హబ్బీ - జోసెఫ్?" అంటూ ఆ యువకుణ్ణి పరిచయం చేసింది జులేఖ.

విభ్రాంతితో చూసాడు మన్మథరావు.

అదే సమయంలో, ఎక్కణ్ణుంచో పాట వినవచ్చింది.

'నాది నాదనియేవు. ఏది ఎవరిదో ఎవరికెరుకరా, నరుడా...

'నెట్' భ్రమలో మునిగి 'నట్'వి కాకురా, భ్రమరుడా...

'అంతర్జాల' మది 'మాయాజాలం', ఎరిగి మెలగరా, తమ్ముడా...'

జోసెఫ్ కరచాలనం కోసం చేయి చాపడంతో, అసంకల్పితంగానే చేయి అందించాడు మన్మథరావు.

"నాతో తోడు తెచ్చుకుంటానని చెప్పాను కదూ! నీకో విషయం చెప్పనా? జోసెఫ్ కూడా నీలాగే ఫేస్‌బుక్ ఫ్రెండ్. ఏడాది ఫ్రెండ్‌షిప్ తరువాత, ఏడాది క్రితం పెళ్లి చేసుకున్నాం"

ఆ పైన జులేఖ పలుకులు అతని బుర్రలో దూరడం మానేసాయి.

అప్పటికే అతని మెదడు మొద్దుబారిపోయింది మరి!

✪

## చందాదారులారా మీ ఫోన్ నెంబరు ?... దయచేసి తెలియజేయండి!

2018లో ప్రచురింపబడే 'రచన'లను కొరియర్ ద్వారా పంపాలన్న ఆలోచనలో ఉన్నాము. దానికి ఫోన్ నెం. తప్పనిసరి అన్న విషయం అందరికీ తెలిసిందే! ఆ కారణంగా ఇదివరలో ఫోన్ నెం. తెలియజేయని చందాదారులందరూ వారి ఫోన్ నెంబరు ఇ-మెయిల్/ఫోన్/ఉత్తరం ద్వారా వీలైనంత త్వరగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

– సంపాదకుడు

నాన్న బండి మీద వెనక కూర్చున్నప్పుడు ఇలాగే ఆలోచించే వాడా?...

ఇలా ఆలోచిస్తుంటే ఒక్క నిమిషం బతకాలనిపించడం లేదు.

కూతురి వయసున్న అమ్మాయి దగ్గర కొచ్చినప్పుడు కూతురు గుర్తుకు రావాలిగానీ కామం పుడుతుందా?

చెప్పండి మేం ఎలా బతకాలి?

మమ్మల్ని ఎవరైనా కామెంట్ చేస్తే నాన్న ఒళ్ళో తలపెట్టు కుని చెప్తాం. ఇప్పుడా ఒడిని, చేతుల్ని నమ్మలేకపోతున్నాం"

ధారాళంగా ఏడుస్తోంది.

తనికీ కళ్ళవెంబట నీళ్ళొచ్చాయి.

వెంటనే హెడ్ ఫోన్ తీసేసి, "నే వెళ్తున్నా... సత్యేంద్ర గారిని కలవాలి" అని లేచి వెళ్ళిపోయాడు.

ఆపరేటర్ ఆశ్చర్యపోయి, ఏం చేయాలో తెలియక ఫోన్ కట్ చేశాడు.

తను తిన్నగా సత్యేంద్ర కౌన్సిలింగ్ సెంటర్‌కి వెళ్ళాడు.

సత్యేంద్ర లోపల ఒక్కడే వున్నాడు.

అతన్ని చూసి, "రా నీ కోసమే చూస్తున్నా... ఏం చెప్పింది నీ కూతురు?" అనడిగాడు.

తనేం మాట్లాడలేదు.

ఒకటే ఏడుపు.

స్వచ్ఛంగా, చిక్కగా వున్నాయి ఆ కన్నీళ్ళు.

శివుని ఝటాఝూటం నుంచి భువిపైకి వురుకుతున్న గంగా ప్రవాహంలాగా వున్నాయా కన్నీళ్ళు.

నేను జంతువుని కాదు... మనిషేనని చెప్తున్నాయా కన్నీళ్ళు.

"నిన్న నీ అదృష్టం బాగుండి నీ కూతురు తన సెల్‌ఫోన్ నుండే ఫోన్ చేసింది. అది నీ పేరులో రిజిష్టర్ అయిండడం వల్ల నీ అడ్రస్ సులువుగానే దొరికింది.

"నీ కూతురికి నేనిచ్చే సలహా కంటే – ఆ సమస్యని నువ్వు తెలుసుకుంటేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని అనిపించింది. కానీ ఆ సమస్య నువ్వే అని తెలిసినప్పుడు చాలా బాధగా అనిపిస్తుందిప్పుడు.

"నీ కూతురు మాట్లాడిందంతా నేనూ విన్నాను ఇప్పటి వరకూ. సమాజానికి మంచి డాక్టర్లూ, మంచి ఇంజనీర్లూ, మంచి లాయర్లూ, మంచి వ్యాపారవేత్తల అవసరంకన్నా మంచి తల్లిదండ్రుల అవసరమే ఎక్కువుంది. నువు మంచి తండ్రివి కాకపోతే మంచి గురువెలా అవుతావు? నువు నీ వృత్తికి చేసింది నీతికి, వృత్తిధర్మానికి సంబంధించిందైతే నీ కూతుళ్ళ విషయంలో చేసింది ప్రేమకీ, అపనమ్మకానికి అణువంత కూడా ఆస్కారంలేని తండ్రిదనానికీ సంబంధిం చింది. మళ్ళీ ప్రేమని పంచే నమ్మకం నిలబెట్టుకునే అవ కాశం నీ కూతురే నీ కిచ్చింది. వెళ్ళి నిలబెట్టుకో... వెళ్ళి నువ్వు మనిషివి... నీతి నియమాలు, ప్రేమానురాగాలు, ధర్మాధర్మాల విచక్షణ వున్న మనిషివని ప్రూవ్ చేసుకో" అన్నాడు కుర్చీలోంచి లేస్తూ.

తను కళ్ళు తుడుచుకుంటూ కూతుళ్ళను రక్షించుకోవడా నికి పెద్ద పెద్ద అంగలేసుకుంటూ నడవడం మొదలు పెట్టాడు.

✪ ✪ ✪

*మనిషి కదా... మారతాడు!*
*తండ్రి కదా... తెలుసుకుంటాడు!*
*దేవుడున్నాడు కదా... క్షమిస్తాడు!*

✪



# ఫేమిలీ ఆల్బం

## మల్లాది వెంకటకృష్ణమూర్తి

## అమ్మ

**మోస్ట్ ఆల్ ది బ్యూటిఫుల్ థింగ్స్ ఇన్ లైఫ్ కమ్ బై టుస్ అండ్ త్రీస్, బై డజన్స్ అండ్ హండ్రెడ్స్. ప్లెంటీ ఆఫ్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్, ఆంట్స్, కజిన్స్, రోజెస్, స్టార్స్, సన్‌సెట్స్ అండ్ రైన్‌బోస్. బట్ ఓన్లీ వన్ మదర్ ఇన్ ది హోల్, వైడ్ వరల్డ్.**

**- కేట్ డగ్లస్ విగ్గిన్**

**మా** అమ్మ తొమ్మిది మంది సంతానాన్ని కన్నా, వారిలో అధిక కాలం మా అమ్మ కలిసి ఉంది నాతోనే. నా జీవితం మొదటి దశలో, అంటే పుట్టినప్పటి నించి పంతొమ్మిదో ఏడు దాకా మా అమ్మతోనే ఉన్నాను. ఆ తర్వాత మా అమ్మ తన చివరి దశలో, ఆఖరి తొమ్మిదేళ్ళు నాతోనే ఉంది. అంటే ఇరవై ఏడేళ్ళు ఒకే కప్పు కింద కలిసి ఉన్నాం. ప్రతీ వారికి చిన్నప్పటి తల్లి జ్ఞాపకాలు అపురూపంగా ఉంటాయి. మా అమ్మతో కూడా నా చిన్నప్పటి జ్ఞాపకాలు చాలా ఉన్నాయి. కొన్ని ఈ శీర్షికలోని ఇతర వ్యాసాల్లో ఇప్పటికే పేర్కొన్నాను. మరికొన్ని ఈ వ్యాసంలో చెప్పదలచుకున్నాను.

మా అమ్మ 12 జూన్ 1916న మద్రాస్‌లో పుట్టింది.

మా అమ్మానాన్నల పెళ్ళి నాటకీయంగా జరిగింది. బ్రహ్మచారిగా ఉన్న మా నాన్న మద్రాస్‌లోని మా అమ్మని 1930లలో చూసారు. నచ్చి మా అమ్మని పెళ్ళి చేసుకోవాలని అనుకుని మా అమ్మమ్మని అడిగారు. మా నాన్న నేపథ్యం మా అమ్మమ్మకి నచ్చలేదు. తల్లితండ్రులు లేరు. ఆస్థి లేదు. ఉద్యోగం లేని జ్యోతిష్యుడు. ఎక్కడో తూర్పు గోదావరి జిల్లా వాడు.

ఐనా మా అమ్మని చేసుకోవాలని మా అమ్మమ్మతో చెప్పారు.

“మీ అమ్మాయి శారద చెయ్యి చూసాను. ఆమె నా భార్యే అని తెలిసింది”

పదిసార్లు మా అమ్మమ్మ చుట్టూ తిరిగి సరే అనిపించారు. కారణం మా అమ్మకీ తండ్రి లేదు. ఆస్థి లేదు. చదువు తప్ప ఆదాయం లేదు. మా అమ్మంటే మా నాన్నగారికి చాలా ప్రేమ. పెళ్ళైన కొత్తల్లో మద్రాస్‌లోని బాపాలాల్ అండ్ కోలో

మా అమ్మకి రవ్వల దుద్దులు కొనిచ్చారు. మా నాన్నగారు చెట్టు కింద జ్యోతిష్యుడు కాదని అప్పుడు మా అమ్మ వైపు అందరికీ తెలిసింది. కారణం మా నాన్న బాపాలాల్ కుటుంబ సభ్యుల చేతులు చూసి వాళ్ళకి జ్యోతిష్యం చెప్పారు. అది నిజమవడంతో గురి కుదిరి షాపులో ఫలానా పరిమితిలో ఏదైనా తీసుకెళ్ళమని కోరితే మా నాన్నగారు రవ్వల దుద్దులు తీసుకున్నారు. తర్వాత మా అమ్మ వాటిని మా వదినకి ఇచ్చింది.

పెళ్ళయ్యాక మా అమ్మ పేరు శారద కాస్త శారదాంబగా మారింది. మా అమ్మకి మొదటి సంతానంగా కొడుకు పుట్టాడు. ఇంకా పేరు పెట్టకుండానే పోయాడు. మా అమ్మకి తెలీక పాలు పట్టాక త్రేన్పు రాకుండా పడుకో పెట్టడంతో పాలు ముక్కులోకి పోయి ఊపిరి ఆడక పోయాడని, బాబీ అని పిలిచే వాళ్ళమని మా అమ్మ చెప్పింది. అప్పుడు మా నాన్న కరాచీలో ఉన్నారు. ఆ వార్త తెలీగానే వెంటనే వచ్చారు.

మా అమ్మ వైపు చుట్టం నాగమ్మత్త అనే ఆవిడ వచ్చి మా ఇంట్లో కొన్ని వారాలు ఉండి వెళ్ళేది. ఆ చుట్టరికం నాకు తెలీదు. మా పిన్నమ్మ, పెద్దమ్మ పిల్లలు కూడా శెలవలకి వచ్చి వెళ్తూండేవారు.

మా అమ్మ ప్రతీ మధ్యాహ్నం పనంతా అయ్యాక వక్క వేసుకుని ఓ అరగంటసేపు గడప మీద తలపెట్టుకుని పడుకుని నిద్ర పోయేది. ఇంకా స్కూలుకి వెళ్ళని నేను కూడా మా అమ్మ పక్కన పడుకునేవాడిని. ఒక్కోసారి నాకూ వక్క పెట్టమని అడిగేవాడిని. 'పిల్లలు తినకూడదు. నాలిక బండబారుతుంది' అనేది. ఎప్పుడైనా నోట్లో నానిన వక్కని కొరికి చిన్న ముక్క ఇస్తే తినేవాడిని.

మా అమ్మ రిలాక్స్ అయ్యే ఇంకో సమయం సాయంత్రం ఆరున్నర నించి ఏడు దాకా. ఫస్ట్ ఫ్లోర్‌లో బాల్కనీలో కుర్చీ వేసుకుని రోడ్ మీది ట్రాఫిక్‌ని చూస్తూ కూర్చునేది. ఏడుకి లేచి వెళ్ళి రేడియో ఆన్ చేసి తెలుగు వార్తలు తప్పనిసరిగా వినేది. ఆ సమయాని కల్లా నేను ఇంటికి వచ్చేయాలి. ఆలస్యం చేస్తే ఊరుకునేది కాదు. సాయంత్రాలు నేను లైబ్రరీకి వెళ్ళే వాడిని. లేదా కాలక్షేపానికి ఫ్లాట్‌ఫాం టిక్కెట్ కొనుక్కుని రైల్వే స్టేషన్‌కి వెళ్ళి వచ్చే పోయే ప్రయాణీకులని, రైళ్ళని చూసి రావడం నాకు నచ్చిన పాస్‌టైంగా ఉండేది.

మా అమ్మ మద్రాస్‌లో ఇంగ్లీష్ మీడియంలో చదివింది. తమిళం సెకండ్ లేంగ్వేజ్. మా నాన్నగారు బాంబేలో జ్యోతిష్య వృత్తిని చేస్తూ సంవత్సరంలో సగటున ఆర్నెల్లు అక్కడే మోడ్రన్ హిందూ హోటల్లో ఉండేవారు. రెండు, మూడు రోజులకోసారి మా నాన్నగారికి మా అమ్మ ఇంటి వ్యవహారాలని ఇంగ్లీష్‌లో ఉత్తరం రాసేది. కొంత కాలానికి మా నాన్నగారు మిత్రులైన తన ఇండస్ట్రియలిస్ట్ క్లైంట్స్ ఇళ్ళల్లో బస చేయసాగారు. వాళ్ళు చదువుతారనే అనుమానంతో తెలుగులోనే రాయమని, ఇంగ్లీష్‌లో ఉత్తరం రాయద్దని చెప్పారు. దాంతో తెలుగులోనే రాయసాగింది. ఫలితంగా క్రమంగా ఇంగ్లీష్ మీద పట్టు పోయింది. చివరిదాకా మాట్లాడలేకపోయినా అర్థం చేసుకోగలిగేది. మద్రాస్‌లో పుట్టి పెరగడంతో తమిళం వచ్చు. పెళ్ళై విజయవాడకి వచ్చాక తెలుగు చదవడం, రాయడం నేర్చుకుంది. నా చిన్నప్పుడు మా అమ్మ కల్కి, ఆనంద వికటన్ పత్రికలని చదవడం నాకు గుర్తు. చదివే అలవాటు నాకు మా అమ్మ నించే వచ్చింది. 'అక్షరం బలి కోరుతుంది. ఉత్తరాల్లో ఇష్టం వచ్చినట్లు రాయక' అని నన్ను హెచ్చరించేది.

చిన్నప్పుడు నాకు బాగా ఇష్టమైన పండగ దీపావళి. పండగకి రెండు రోజుల ముందు టపాకాయలు కొన్నాక వాటిని డాబా మీద ఎండలో ఎండపెట్టే వాళ్ళం. నేను ఎండలో కూర్చుని వాటితో పాటు ఎండుతూ వాటిని ప్రేమగా చూస్తూ కూర్చునేవాడిని. మా అమ్మ కిందకి రమ్మని అరిస్తే, 'తారాజువ్వ వచ్చి వాటి మీద పడి అంటుకుంటాయని కాపలా ఉన్నాను' అని బదులు చెప్పేవాడిని.

దీపావళి రోజు మధ్యాహ్నం భోజనాలు అయ్యాక మా అమ్మ చుట్టూ మేం కూర్చుంటే వాటిని మాకు పంచేది. ఎవరివి వారు చేటల్లో, బుట్టల్లో పెట్టుకుని కాల్చుకునే వాళ్ళం. నా చెల్లెళ్ళకి మతాబాలు ఇచ్చి వాళ్ళు కాల్చలేని లక్ష్మీ ఔట్లని తీసుకునే వాడిని.

ఓ దీపావళికి మా అమ్మ మేడ మీది పిట్ట గోడ మీద ఉంచిన ప్రమిదల్లో చమురు పోసి, వత్తులు వేసి దీపాలు వెలిగిస్తోంది. నేను ఆత్రం పట్టలేక పిట్ట గోడ మీద విమానం ఉంచి కాల్చాను. అది పైకి వెళ్ళి బయటకి పొడుచుకు వచ్చిన సన్‌షేడ్‌కి తగిలి ఇక పైకి ఎగరలేక కిందకి వచ్చి మా అమ్మ పట్టుచీర మీద పడి కొంగు కాలింది. నన్ను తిడుతుంది అనుకున్నాను కాని తిట్టలేదు. బహుశ పండగ ఆనందం నాకు దూరం కాకూడదని అనుకుంటాను. 'ఆత్రం పట్టలేక పోతే ఎలా? చీకటి పడనీ' అని మృదువుగా మందలించింది.

సాయంత్రాలు చేసే టిఫిన్‌ని, పండగల్లో చేసిన పిండివంటలని తిండి పుష్టి గల నాకు ఎక్కువ పెట్టేది. దానికి నా అక్కచెల్లెళ్ళు పక్షపాతం చూపిస్తున్నావని మా అమ్మతో ఓసారి అంటే మా అమ్మ చెప్పిన జవాబు నాకు గుర్తుంది.

"కుంతీ దేవి భీముడికి ఎక్కువ పెట్టేది. నకులుడికి తక్కువ పెట్టేది"

నా చిన్నప్పుడు మాకు స్వంత ఇల్లు తప్ప ఆదాయ మార్గాలు ఉండేవి కావు. మూడు కొట్లు అద్దెకి ఇచ్చాం. వాటి అద్దె టేక్సులు చెల్లించడానికి సరిపోయేది. దాంతో మా నాన్నగారు బాంబే నించి నెలనెలా ఇన్సూర్డ్ కవర్లో నోట్లని నెలసరి ఖర్చుకి పంపేవారు. క్రమంగా పై మేడ వేసి పైకి




మారి కింది భాగం అద్దెకి ఇచ్చారు. దాంతో మా నాన్నగారి మీద భారం కొద్దిగా తగ్గింది. సమయానికి మా నాన్నగారు డబ్బు పంపలేకపోతే మా అమ్మ వెండిచెంబు తాకట్టు పెట్టి మా అన్నయ్య పియుసి ఫీజ్‌ని చెల్లించడం నాకు గుర్తుంది. కాబట్టి మా అమ్మకి పొదుపు ఎక్కువ. ఎక్కడికైనా మా అమ్మ నడిచే వెళ్ళేది. నెలకోసారి బీసెంట్ రోడ్లోని అంబికా స్టోర్స్‌లో నెలసరి పచారి సామాను కొన్నప్పుడు ఆ మూటని వేసుకు వచ్చేప్పుడే రిక్షా ఎక్కడం. బియ్యాన్ని దంచి పిండి చేయడం, రుబ్బడం లాంటి బండపనులన్నీ చేసేది.

తెలుగువాళ్ళ కన్నా తమిళుల్లో క్రమశిక్షణ ఎక్కువ. భర్త లేదని మా అమ్మమ్మ ఐదుగురు ఆడపిల్లల్ని చాలా క్రమ శిక్షణతో పెంచింది. మా నాన్నగారు ఎక్కువ కాలం దూరంగా ఉంటారు కాబట్టి మా అమ్మ కూడా తన ఏడుగురు కూతుళ్ళ లానే నన్నూ క్రమశిక్షణగా పెంచింది. రాత్రి ఏడులోగా ఇంటికి రావాలనే ఆంక్ష అందులో భాగమే! ఇరుగు, పొరుగు నించి ఎలాంటి మాట పడకూడదని జాగ్రత్తగా ఉండేది.

పెళ్ళై వెళ్ళిన కూతుళ్ళు అందరికీ మా అమ్మ వారానికి ఓ ఉత్తరం రాసేది. ఒకరికి రాసిన సమాచారమే మిగతా వాళ్ళకి కూడా రాసి, అన్నీ ఒక్కసారే పోస్ట్ చేయమని నాకు ఇచ్చేది. ఒకరికి రాసి ఇంకొకరికి రాయలేదని అనుకుంటారని భయం. వాళ్ళ నించి కూడా జవాబులు వచ్చేవి. అవన్నీ మా అమ్మ బతికున్నంత కాలం దాచింది. ఐతే కొన్ని ఇతరులు చదవకూడని ఉత్తరాలు అనుకునేవి చింపేసేది. బహుశ తమ భర్తల మీద రాసిన ఫిర్యాదులు లాంటివి వాటిలో ఉండచ్చు అనుకుంటాను. చివరి దశలో మా ఇంటికి వచ్చే ముందే వాటిని కాల్చేసింది.

మా పెద్దక్క మామగారు జమ్మలమడక సోమయాజులు గారు విజయవాడకి కోర్టు పని మీద తరచు వస్తూండేవారు. మర్నాడు పనుంటే ముందు రోజు అర్ధరాత్రి రైలు దిగి వచ్చి తలుపు కొట్టేవారు. అప్పటికప్పుడు ఆయనకి మర్యాద కోసం, ఇంట్లో ఎప్పుడూ ఇద్దరికి సరిపడే అన్నం ఉన్నా, వేడి అన్నం వండి పెట్టాల్సి వచ్చేది. ఓ రాత్రి ఆయన వచ్చినప్పుడు మా రెండో అక్క లీలని తలుపు తీయమంటే అది నిద్రపోయినట్లు నటించి లేచి తలుపు తీయలేదు. లేదా అన్నం వండే బాధ్యత దాని మీద పడుతుంది,

నా చిన్నప్పుడు మా పెదనాన్న మల్లాది వెంకట్రామయ్య గారు మా ఇంటికి తరచు వస్తూండేవారు. ఆయన కొత్త గూడెంలో ఉండి అక్కడ వారసత్వంగా ఉన్న మా తాతగారి

## 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' తర్వాత కూడా చందాదారులకు 'రచన' నుంచి అందాల్సిన బకాయిలు

కొందరు చందాదారులు ఇప్పటికే పంపివున్న చందా సొమ్ము 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307–350) తర్వాత కూడా మా వద్ద ఉండిపోనున్నది. అలా మిగిలిపోయిన సొమ్ము వారికి తిరిగి పంపాలనుకున్నాము. వారిలో కొందరి పేర్లు చెక్కు మీద ఎలా వ్రాయాలా అన్న సందిగ్ధత ఏర్పడిన కారణంగా వారిని సంప్రదించడం జరిగింది. విషయం తెలుసుకున్న వారు 'రచన' నుంచి సొమ్ము వాపసు తీసుకోవడం సమ్మతం కాదనీ, అందుకు బదులుగా రాబోయే ప్రత్యేక సంచిక(లు) పంపడానికి ఆ సొమ్ము వినియోగించమనీ, తక్కువ పడితే అవసరపడినంత పంపుతామనీ కోరేరు. మిగతా వారు కూడా ఇలాగే స్పందిస్తారన్న నమ్మకం బలపడింది.

ఆ కారణంగా 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307–350) తర్వాత కూడా మిగులు సొమ్ము ఉన్న చందాదారులకు 2018లో ప్రచురింపబడే 'రచన ప్రత్యేక సంచిక'లను పంపాలని నిర్ణయించుకున్నాము. 12, అంతకు తక్కువ సంచికల సరిపడా మిగులు సొమ్ము ఉన్నవారికి 'రచన పంద్రాగస్టు ప్రత్యేక సంచికనూ, అంతకంటే ఎక్కువ మిగులు సొమ్ము ఉన్నవారికి 'రచన పంద్రాగస్టు ప్రత్యేక సంచిక'తో పాటుగా 'రచన దీపావళి ప్రత్యేక సంచికనూ పంపడం జరుగుతుంది. ఏ కారణంగానైనా ఈ ప్రచురణలు బయటకు రాకపోతే అప్పుడు వారి వారి మిగులు సొమ్ము త్రిప్పి పంపడం అన్నది అనివార్య చర్య అవుతుందని గమనించగలరు!

### 'రచన పంద్రాగస్టు ప్రత్యేక సంచిక' పొందడానికి అర్హులైన చందాదారులు

1. సబ్‌కోడ్ నెం : 0522 అప్‌టు : 362
   వై. భానుప్రసాద్ (హైదరాబాద్)
2. సబ్‌కోడ్ నెం : 1009 అప్‌టు : 352
   ఎ. రామ కళ్యాణ్ (తిరుచిరాపల్లి)
3. సబ్‌కోడ్ నెం : 1106 అప్‌టు : 356
   అనుపమ సూరి (హైదరాబాద్)
4. సబ్‌కోడ్ నెం : 1312 అప్‌టు : 358
   ఎం.వి.ఆర్.కె. ముత్యాలు (గుంటూరు)
5. సబ్‌కోడ్ నెం : 1603 అప్‌టు : 353
   కె. చంద్రశేఖర్ (పూణే)
6. సబ్‌కోడ్ నెం : 1614 అప్‌టు : 357
   కె.పి. రావు (సికింద్రాబాద్)
7. సబ్‌కోడ్ నెం : 2055 అప్‌టు : 362
   ఎమ్. గోపాలమ్ (హైదరాబాద్)
8. సబ్‌కోడ్ నెం : 2379 అప్‌టు : 353
   డి. నగేష్ (హైదరాబాద్)
9. సబ్‌కోడ్ నెం : 3322 అప్‌టు : 354
   కె. క్రిష్ణ (బెంగుళూరు)
10. సబ్‌కోడ్ నెం : 3492 అప్‌టు : 361
    పి. శ్రీరాములు (బెంగుళూరు)
11. సబ్‌కోడ్ నెం : 3586 అప్‌టు : 358
    కోట చంద్రశేఖర శాస్త్రి (హైదరాబాద్)
12. సబ్‌కోడ్ నెం : 7032 అప్‌టు : 352
    ఎమ్.వి. రాయుడు (బెంగుళూరు)
13. సబ్‌కోడ్ నెం : 7130 అప్‌టు : 352
    శ్రీదేవి సూరపనేని (హైదరాబాద్)
14. సబ్‌కోడ్ నెం : 7138 అప్‌టు : 352
    డా॥ వి. రమ (హనమకొండ)

500 ఎకరాల పొలాన్ని స్థానిక లంబాడీల ఆక్రమించుకో వడంతో కోర్టులో వ్యాజ్యం వేసి పోరాడేవారు. ఆయన క్రిమినల్ లాయర్ కూడా. మా వైపున్న ఓ లంబాడి రైతు కూడా ఆయనతో వచ్చేవాడు.

అలా ఆయన వచ్చినప్పుడు ఓసారి మా ఇంటి కింది భాగంలో అద్దెకి ఉన్నావిడ, 'శారదాంబగారు! ఓసారి అర్జెంట్‌గా రండి' అని కంగారుగా పిలిస్తే, మా అమ్మ, వెంట నేను కిందకి వెళ్ళాం. అప్పటికి ఇంకా స్కావెంజర్లు శుభ్రం చేసే మరుగుదొడ్లే ఉండేవి. చేతిలో చెంబుతో వెళ్ళిన ఆయన మెట్లు దిగాక దారిలో నేల మీద బోర్లా పడి అపస్మారకంగా కనిపించారు. ఆయన లుంగీలోనే మలవిసర్జన జరిగింది. మా అమ్మ నన్ను లుంగీ తీసుకురమ్మని ఆయన లుంగీ మీద దాన్ని కప్పి లోపలి లుంగీ తీసి ఆయన వంటిని శుభ్రం చేసింది. మా అమ్మ మొహంలో ఎలాంటి అసహ్య భావం కనపడలేదని అద్దెకి ఉన్నావిడ తర్వాత మెచ్చుకుంది.

మా అమ్మకి దైవభక్తి అధికం. 'చిన్నప్పుడు మైలాపూర్‌లో ఉండేప్పుడు అక్కడి పార్థసారథి కోవెలకి ప్రతీ సాయంత్రం వెళ్ళి దణ్ణం పెట్టుకుని ఆడుకునే వాళ్ళం' అని ఓసారి చెప్పింది.

### 'రచన పంద్రాగస్టు మరియు దీపావళి ప్రత్యేక సంచికలు' పొందడానికి అర్హులైన చందాదారులు

1. సబ్‌కోడ్ నెం : 0439 అప్‌టు : 384
   ప్రిన్సిపాల్, శ్రీ దుర్గాప్రసాద్ షార్ప్ అటానమస్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ అప్లయిడ్ సైన్సెస్ (శ్రీరామ్‌నగర్)
2. సబ్‌కోడ్ నెం : 0450 అప్‌టు : 384
   నారాయణ చైతన్య (ఉచ్చిలి)
3. సబ్‌కోడ్ నెం : 0484 అప్‌టు : 380
   కె. మురళి శ్రీనివాస్ (చెన్నయ్)
4. సబ్‌కోడ్ నెం : 1684 అప్‌టు : 389
   డా॥ జి. రాజశేఖర రావు (విశాఖపట్నం)
5. సబ్‌కోడ్ నెం : 2209 అప్‌టు : 364
   పి. మధుసూధన్ (నెల్లూరు)
6. సబ్‌కోడ్ నెం : 2282 అప్‌టు : 387
   కె. సూరిబాబు (సికింద్రాబాద్)
7. సబ్‌కోడ్ నెం : 2491 అప్‌టు : 379
   జి. పద్మావతి (న్యూ ఢిల్లీ)
8. సబ్‌కోడ్ నెం : 2765 అప్‌టు : 372
   ఎన్.వి.ఎస్. శ్రీకృష్ణ (హైదరాబాద్)
9. సబ్‌కోడ్ నెం : 2785 అప్‌టు : 393
   జి. రోజా రాంప్రసాద్ (సికింద్రాబాద్)
10. సబ్‌కోడ్ నెం : 2866 అప్‌టు : 381
    ఎ.వి.ఎన్.డి.ఎస్. ప్రభాకర్ (విశాఖపట్నం)
11. సబ్‌కోడ్ నెం : 2985 అప్‌టు : 395
    డా॥ వై.ఎస్.సి. బోస్ (విశాఖపట్నం)
12. సబ్‌కోడ్ నెం : 3177 అప్‌టు : 386
    కె. శశిదేవి (సికింద్రాబాద్)
13. సబ్‌కోడ్ నెం : 3590 అప్‌టు : 374
    సి. నీలకంఠారెడ్డి (హైదరాబాద్)
14. సబ్‌కోడ్ నెం :3627 అప్‌టు : 406
    కె.వి.ఎస్.యజ్ఞనారాయణ (చెన్నయ్)
15. సబ్‌కోడ్ నెం : 7038 అప్‌టు : 390
    కొమ్ము కామేశ్వరి (ముంబయ్)
16. సబ్‌కోడ్ నెం : 7078 అప్‌టు : 383
    ఎన్.ఆర్. రావు (హైదరాబాద్)
17. సబ్‌కోడ్ నెం : 7089 అప్‌టు : 393
    డా॥ టి.వి. బాలకృష్ణ (కాకినాడ)
18. సబ్‌కోడ్ నెం : 7141 అప్‌టు : 397
    వెంపరాల వెంకటేశ్వర్లు (పెదవడ్లపూడి)
19. సబ్‌కోడ్ నెం : 7142 అప్‌టు : 376
    ఎమ్. కృష్ణమోహన్‌రావు (హైదరాబాద్)

విజయవాడ మాచవరంలోని ఆంజనేయస్వామి ఆరాధ్య దైవం. అన్నం వండుతూ లింగాష్టకం, మహాలక్ష్మీ స్తోత్రం బయటకి చదివేది. నిత్యం పూజ గూడు ముందు కూర్చుని దీపారాధన చేసి, అగరుబత్తి వెలిగించి పూజ చేసేది. అన్నం నైవేద్యం పెట్టి కాని మాకు వడ్డించేది కాదు.

వేసవిలో ఒకేసారి ఓ వంద మామిడి పళ్ళని కొనే వాళ్ళం. మా అమ్మ ఓ గదిలో గడ్డి పరిచి అందులో దోరపళ్ళని ఉంచి గాలి ఆడకుండా కిటికీ తలుపులన్నిటిని, ఆ గది తలుపుని మూసేసేది. రోజూ మధ్యాహ్నం భోజనానికి మునుపు తనే లోపలకి వెళ్ళి పండినవి ఏరి తెచ్చేది. ఆ గదిలోని వేడికి మేం ఎవరం వెళ్ళే వాళ్ళం కాము. మధ్యాహ్నాలు ముంజలు, రేగిపళ్ళు అమ్మడానికి బుట్టలని తలమీద ఉంచుకుని వచ్చే వారు. మా అమ్మకి రేగిపళ్ళు ఇష్టం కాబట్టి వాటిని తప్పకుండా కొనేది. పురుగులు చూసుకుని తినడం మా అమ్మే నేర్పింది. వేసవిలో అప్పడాలు, వడియాలు, ఊరగాయలు పెట్టడంతో చాలా బిజీగా ఉండేది. మా అమ్మ వడియాలు పెట్టడానికి ఉపయోగించే గుమ్మడి కాయని నాతో పగలకొట్టించేది. ఆడపిల్లలు దాన్ని పగల కొడితే పిల్లలు పుట్టరు అని నమ్మేది.

నేను సెకండ్ ఫాం చదివేప్పుడు అన్నం తింటూ ఓసారి, 'నెయ్యి ఈజ్ వెయ్యి' అన్నాను. మా నిర్మలక్క 'పిచ్చి ఇంగ్లీష్ మాట్లాడక' అంటే మా అమ్మ, 'అలా మాట్లాడటం ప్రాక్టీస్ చేస్తేనే వస్తుంది' అని నన్ను సమర్ధించి, 'సర్వ్ ఘీ' అనాలని నేర్పించింది.

నేను ఎసెసెల్సీ పాసై కాలేజీలో చేరే దాకా నిక్కర్లే! కాలేజీకి నిక్కర్లలో రానివ్వరు కాబట్టి అప్పుడు మూడు పేంట్లని కుట్టించింది. నేను చాలా కాలంగా అడిగే చేతి గడియారం మొదటి సారి ఎసెసెల్సీ పాసైతే కాలేజీకి వెళ్ళేప్పుడు కొనిస్తాను అన్నది. కాని బికాం సెకండ్ ఇయర్ దాకా కొనివ్వలేదు. మా అమ్మ పొదుపు మనిషి. చేతుల బనీన్ల బదులు కట్ బనీన్లు కొనేది. ఫుల్ హేండ్స్ షర్ట్‌ల బదులు హాఫ్ హేండ్ (దాన్ని బుష్ షర్ట్ అనేది) కుట్టించేది. కాని డబ్బు దగ్గర నిజాయితీగా వ్యవహరించేది. రేడియోకి ఆ రోజుల్లో ఓ పాస్ బుక్ ఇచ్చేవారు. సంవత్సరానికి ఓసారి పదిహేను రూపాయలు లైసెన్స్ ఫీజ్‌గా చెల్లించాలి. ఎవరూ చెల్లించేవారు కారు. మా అమ్మ ఒక్కత్తే

# ఉత్తర రచన

బహుశః ఈ ఉత్తరం కొంచెం ఆలస్యం అయ్యిందేమో!

జులై సంచిక మొదటి పేజీల్లో సి.నా.రె., ఆఖరి పేజీల్లో శృంగార నాయికలు – ప్రోషిత భర్తృక (రెడ్డిగారి మాటల్లో).

రసాలూరు రాజేశ్వరరావుగారి స్వరకల్పనలో 'నీవు లేక వీణ' పాటను గుర్తుకు తెచ్చింది.

'కలలనైన నిన్ను కనుల చూతునంటే నిదుర రాని నాకు కలలు కూడ రావు'... చాలా అందమైన భావం.

– *అయ్యగారి రామకళ్యాణ్ (తిరుచిరాపల్లి)*

2018 నుండీ 'రచన' కొరియరు ద్వారా పంపబడు తుంది అంటున్నారు. మీ వరకూ ఖర్చు ఎక్కువ అవుతుంది.

ఇక నాకు వచ్చే యిబ్బంది... మా చిన్న గ్రామానికి కొరియరు సర్వీసు లేదు. కొరియరు తెచ్చుకోవాలంటే కనీసం 10 కిలోమీటర్లు వెళ్లాలి.

నా సమస్య ఎలా పరిష్కరిస్తారు?

– *డి.ఎస్. శంకర్ (వక్కలంక)*

*(ప్రతీ సమస్యకూ ఓ పరిష్కారముంటుందన్న విషయం మీకు తెలియంది కాదు. మీబోటి వారికి శ్రమ తీసుకునైనా రిజిష్టర్డు పోస్టులో పంపుతాము. ఇలాంటి ఇబ్బంది ఉన్న వారు ముందుగా ఆ వివరం మాకు తెలియజేస్తే ఊభయ తారకం! అన్నట్లు ఈ సంచికలో ప్రకటించిన సరికొత్త ప్రణాళిక వివరాలను జాగ్రత్తగా గమనించగలరు. – సం॥)*

## 'రచన' పంద్రాగస్టు / దీపావళి ప్రత్యేక సంచిక పుస్తకాలు ముందుగా అందుకోండి... ఆ తర్వాతనే సొమ్ము పంపండి!

## అంగీకారపత్రం

తేదీ :    –    – 2017

సంపాదకుడు – 'రచన'
1-9-286/2/పి ; రాంనగర్ గుండు దగ్గిర
విద్యానగర్ ; హైదరాబాదు – 500 044

సెప్టెంబరు, 2017 'రచన'లో ప్రకటించిన సరికొత్త ప్రణాళిక ప్రకారం *"పంద్రాగస్టు / 'రచన' దీపావళి ప్రత్యేక సంచిక"*లు పంపగలరు.

నిర్దేశించబడిన వాటి ఖరీదును పుస్తకాలు అందగానే పంపగలనని ఇందుమూలముగా తెలియజేస్తున్నాను.

సంతకం :

**సబ్‌కోడ్ నెం.** :

పేరు మరియు పిన్ కోడ్‌తో సహా పూర్తి చిరునామా :

ఫోన్ నెం :

బాపిస్టుల కోసం

బాపిస్టుల సహకారంతో

బాపిస్టు తయారించిన

బాపు

ఉత్తర రచన

## తొమ్మిది ‘రచన’ సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ ‘రచన’ తొమ్మిది సంచికలను “బాపు ఉత్తర రచన” స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇస్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.

ఈ తొమ్మిది ‘రచన’ సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ` 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

మల్టీ-సిటీ చెక్/డిడి టు బి డ్రాన్ ఇన ఫేవర్ ఆఫ్ ‘ఎమ్/ఎస్. రచన’

పేయబుల్ ఎట్ హైదరాబాద్ అండ్ సెంట్ టు :

1-9-286/2/పి, విద్యానగర్, హైదరాబాద్ - 500 044

స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : ‘యద్దనపాటివారి ఇల్లు’ ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు - 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు - 500 020

# అలనాటి

# బాల

## బొమ్మలతో
## ఆనాటి ఆహ్లాదకర కథలు

(1957 - 1968)

## సరికొత్త బాపు ముఖచిత్రాలతో

1/4 డెమీ సైజులో

450 పేజీలు :: వెల : రు. 800/-

**ఆగస్టు 2018 విడుదల !!!**

వాహిని బుక్స్

"యద్లపాటి వారి ఇల్లు"
ఇం.నెం. 1-9-286/2/P - (రాంనగర్ గుండు దగ్గర)
విద్యానగర్ :: హైదరాబాద్ - 500044
**ఫోన్** : 040 - 2707 1500

DATE OF PUBLICATION : 27-08-2017 :: DATE OF POSTING : 1st (or) 2nd of Every Month

# రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి

## ఐదవ భాగంగా



ప్రతిష్ఠాత్మక

# ఉగాది ప్రత్యేక సంచిక




(307-350) :: 400 పేజీలు :: వెల : రు.1400/- :: బకాయిలు లేని చందాదారులకు ఉచితం!

## ఈ సంచికలో....

'రచన' వస్తోందొస్తోందన్న తొలి ప్రకటన నాటినుంచీ 'రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!' అని రాస్తూ వస్తోన్న దానిలోని అంతరార్థం నుంచీ అనేకానేక విశేషాలతో పాటుగా పాతికేళ్లుగా రచనానుబంధం కలిగిన ముగ్గురు ప్రముఖ రచయితల ప్రత్యేక (సరికొత్త) రచనలూ, తెలుగు మాసపత్రికల చరిత్ర తాలూకు సూచనామాత్ర విశేషాలూ, ఇరవై మంది అలనాటి అపురూప చిత్రకారుల అపురూప వర్ణచిత్రాలూ ప్రత్యేకం!

ఇంకా రచనాభిమానుల ఊహకందని విశేషాలూ, రచనలూ ఎన్నో...ఎన్నెన్నో...!!!

## ఇవేకాక ఇంకా...

శ్రీరమణ : వసుంధర : కవన శర్మ : వివిన మూర్తి : ఎలక్ట్రాన్ : పాలెపు బుచ్చిరాజు : ఏల్చూరి విజయరాఘవరావు : బాలి : భమిడిపాటి గౌరీశంకర్ (కరుణాకర్ చిట్టచివరి రేఖాచిత్రంతో) తదితరుల సరికొత్త కథలు ప్రత్యేక ఆకర్షణ!

కె. రామమోహనరాయ్ (ఏనుగుల వీరాస్వామయ్య కాశీయాత్ర) :: అధికారి వేణుగోపాలరావు (నా కవిత్వంబు నిజము కర్ణాట భాష) గారల వ్యాసాలు మరీ ప్రత్యేకం!

జయదేవ్ సరికొత్త కార్టూన్లు - 40 :: నవ్వుల పువ్వులు

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' నాలుగు భాగాలుగా, దాదాపు 1600 పైచిలుకు పేజీలతో, ఐదవ భాగం 'రచన ఉగాది ప్రత్యేక సంచిక'గా దాదాపు 400 పైచిలుకు పేజీలతో (1/4 డెమి సైజులో, మంచి కాగితం మీద) అపురూపంగా వెలువడనున్నాయి!

**ఈ ప్రచురణలలో భాగస్వామ్యం పొందని వారికి :**

**రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి ఐదు భాగాల తాలూకు మద్దతు ధరవరలు**

- ✪ మొదటి నాలుగు భాగాలు : రు. 3,500/- (కొరియర్ ఖర్చులతో కలిపి)
- ✪ ఉగాది ప్రత్యేక సంచిక/ఐదవ భాగం : రు. 1,400/- (కొరియర్ ఖర్చులతో కలిపి)
- ✪ ఐదు భాగాల పూర్తి సెట్ : రు. 5,000/- (కొరియర్ ఖర్చులతో కలిపి)

ఈమేరకు పై ప్రచురణలను స్వంతం చేసుకోదల్చుకున్న వారు ముందుగా ఫోన్(040-27071500)లో సంప్రదించి, ప్రతుల లభ్యత నిర్ధారించుకొని మాత్రమే "ఎమ్/ఎస్. రచన" పేరిట సొమ్ము పంపగలరు.

**విడుదల తేదీ ప్రకటన వచ్చే సంచికలో!!!**